ఆ బజార్లో రోగాలుంటాయి.

ఒకటా...రెండా... లెక్కబెట్టలేనన్ని రోగాలు-రంగురంగుల రోగాలు- డిఫ్తీరియా-పక్షవాతం-ఫైలేరియా-టైఫాయిడ్-బి..పి... షుగర్.. మొత్తం అవి ఎన్ని రోగాలో- ఎన్ని రకాలో ఎవరూ చెప్పలేరు.

అక్కడ- ఆ బజార్లో రోగాలుంటాయి. అంతే!



# దాహం

కొనకంచి లక్ష్మీనరసింహారావు



"కుటుంబరావు గారూ! పాకశాస్త్రంలో ఇంతటి ప్రావీణ్యం ఎలా సంపాదించారు? ఇది వారసత్వమా? స్వయంకృషా?"

"వారసత్వమే! అంతా మేనమామ పోలిక! మామ - మేనమామ నాకు ఒకరే" అన్నాడు నిట్టూర్పుతూ కుటుంబరావు.

బి.ఆర్. మూర్తి
చిలకలపూడి

ఆ రోగాలన్నిటికి ఆ బజార్లో వున్న ఆకుపచ్చని మేడ అంటే చచ్చే బెదురు-భయం-భక్తి ఇంకా చాలా వున్నాయి. ఆ పచ్చమేడ ముందున్న రాజారావు యం.బి.బి.యస్. పేరున్న బోర్డు చూడగానే ఆ రోగాలు నగం నదరు అంటిపెట్టుకున్న మనిషిని వదిలి పారిపోతాయి.

అథవా ఏ కొంచమో మిగులుంటే ఆయన నాడి పట్టుకోగానే పారిపోతాయి.

ఆ వూర్లో వున్న రోగాలన్నిటికి రాజారావు హాస్పిటల్ డేంజర్ మార్క్ లాంటిది.

రోగాల పాలిట అరివీర భయంకరుడైన రాజారావు నాన్న... నాన్న బ్రిటీష్ వారి హయాంలో తెల్లవాళ్ళకి చెమ్చాగిరి చేసి 'సర్' అన్న బిరుదుతో పాటు చాలా డబ్బు సంపాయించి తన తరువాతి తరం వాళ్ళందరి నోళ్ళకి వెండి చెంచాలను అందించిపోయేడు.

రాజారావు తండ్రి పుట్టుకతోనే వెండి స్పూన్‌తో పుట్టటంచేత- బంగారం లాంటి చదువు చదవటంచేత ఐ.ఏ.ఎస్ ఆఫీసరై తండ్రి ఇచ్చిన ఆస్తిపాస్తుల్ని పదింతలు చేశారు.

రాజారావు హయాం వచ్చేసరికి ఆ ఇంట్లో పనిచేసే నౌకర్ల పిల్లలు కూడా సిల్వర్ స్పూన్ల గురించి- సిల్వర్ బౌల్ల గురించి మాట్లాడే స్థితికి వచ్చేశారు కాబట్టి అతనికి ప్రత్యేకంగా సంపాదించాల్సి అవసరం లేదు.

అయినా డాక్టరీ చదివాడు.

అతడి డాక్టరీని ఎంతగా చదివాడో కారల్ మార్క్స్‌ని అంతే చదివాడు. టాల్‌స్టాయ్-గోర్కి-లెనిన్ మొదలైన అందరి రచనలు చదివి భారతదేశం కోసం ఓ కొత్త థియరీ కనుక్కున్నాడు. ఆ థీరీ ప్రకారం ప్రజాస్వామ్యం అనేది డబ్బుకొరకు డబ్బుచేత నడుస్తుంది కాబట్టి యం.బి.బి.యస్. పాసవగానే ఓ బోర్డు కట్టాడు. ఓ పెద్ద హాస్పిటల్ తెరిచాడు.

అతని భార్య దమయంతి. ఆమె నాన్న ఆ ఇలాకాలో పేరుమోసిన ఫిజీషియన్. ఆమె అన్న పేరుమోసిన సర్జన్. ఆమె వంశంలో అటు ఏడు తరాలు- ఇటు ఏడు తరాలు స్టెత్ పట్టుకొనటం, సిరంజీలు గుచ్చటం తప్ప మరేవీ తెలీదు.

వంశపారంపర్యంగా ఆమెకూడా స్టెత్ చేతపట్టి గైనకాలజీ చదివింది. డాక్టరీ చదివిన అమ్మాయి మరో డాక్టర్‌నే పెళ్లి చేసుకోవాలి. సో ఆమె రాజారావు ఇద్దరూ దంపతులైపోయేరు.

దంపతులైపోయేరు కాబట్టి పిల్లల్ని కన్నారు. పిల్లల్ని కన్నారు కాబట్టి వాళ్ళకి తమ తల్లిదండ్రుల్లా సిల్వర్ స్పూన్లు- సిల్వర్ బౌల్లు ఇవ్వదల్చుకోలేదు. ఏకంగా బంగారపు స్పూన్లు ఇవ్వదల్చుకున్నారు కాబట్టి నాలుగు చేతులా సంపాయించాలనుకున్నారు. అలా ఇద్దరూ కలిసి ముప్ఫయి ఏళ్లు లక్షలు-లక్షలు సంపాయించారు.

అలా సంపాయిస్తుండగా కొంచెం అలుపెక్కువై రాజారావు భార్య స్టెత్‌ని నేలమీద వదలి స్వర్గానికి వెళ్ళిపోయింది. ఆమె తనను వంటరివాడిని చేసి వెళ్ళగానే రాజారావు మొదటిరోజు "ఎవరైనా ఇంతేకదా...! పుట్టుట గిట్టుట కొరకే కదా...! ఉన్న నాలుగురోజులు మంచి అనిపించుకుంటే చాలు'" అనుకున్నాడు. రెండోరోజు "మట్టిలో పుట్టి మట్టిలో కలిసిపోతుందీ కాయం. ఏమిటి ఈ జగన్నాటకం...? అనుకున్నాడు. మరో వారంరోజుల్లో ఆయనకు మనసంతా వేదాంతవరమైపోయింది. వెంటనే ఉత్తర భారతదేశ... దక్షిణ భారతదేశ యాత్రలన్నీ చేసివచ్చాడు.

ఆయన వచ్చేసరికి హాస్పిటల్లో ఆయన కూర్చునే కుర్చీలో ఆయన కొడుకు కూర్చొని వున్నాడు. రాజారావుని చూడగానే "వచ్చారా...నాన్నగారు...వచ్చారా? ప్రయాణం ఎలా జరిగింది? హాస్పిటల్ బాగానే వుంది. మీరు దీన్నిగురించి ఏమీ దిగులు పెట్టుకోమాకండి...! నేను చూసుకుంటాను...!" అన్నాడు.

దశాబ్దాల నుండి తను మోస్తున్న బరువు దిగినట్లనిపించింది రాజారావుకి. ఆ రోజు సరదాగా షాపింగ్‌కు వెళ్ళాడు. కాలినడకన బజార్లన్నీ తిరిగాడు. అయినా అశాంతి. ఎక్కడో ఒక లోపం. అలా బజార్లన్నీ తిరుగుతూ గుడికి చేరుకున్నాడు. అక్కడేదో పురాణ పఠనం జరుగుతోంది.

'ఎవరు ఎంత సంపాదించినా పోయేటప్పుడు కట్టుకుపోరు. ప్రాణమున్నంత వరకే నాది నావారు అనే ఇహబంధాలు. ఇదంతా జగన్నాటకసూత్రధారి ఆ పరమాత్ముడు ఆడించే నాటకం. సూత్రధారుడు ఆయన. పాత్రధారులం మనం. మనం పోయాక పదిమంది తలుచుకొనే మంచిపని ఏదైనా చేస్తే అదే మనిషి జీవితానికి సార్థకత.

పురాణ పఠనం వినగానే ఆయనలో కొత్త చైతన్యం వచ్చింది. అది నిర్లిప్తతతో కూడిన చైతన్యం.

ఆ రాత్రి నిద్ర పట్టలేదు రాజారావుకి. ఇన్నాళ్ళు సంపాయించేందుకు యంత్రంలా పనిచేశా? మరి తను సాధించేదేమిటి? పేషంట్స్ దగ్గర డబ్బు గురించి వాళ్ళతో వ్యాపారం చేశాడు. దానివల్ల పేషంట్స్‌కు ఒరిగిందేమిటి? జబ్బు తగ్గగానే వాళ్ళు అతనిని మర్చిపోతారు. కారణం వాళ్ళు తన వైద్యానికి సరైన ధర చెల్లించి ఆరోగ్యాన్ని కొనుక్కున్నారు. కాబట్టి వాళ్ళకు తనేమీకాడు. పిల్లలు కూడా తను పోగానే మర్చిపోతారు. బాగా సంపాయించి ఇచ్చాడు కాబట్టి మహాఅయితే ఓ పెద్ద ఫోటో కట్టించి దండేస్తారు.

అంతేగా?

మరి ఎలా?

తను ఈ ప్రజలకు గుర్తుండేట్లు చేయాలి. ఎలాచేస్తే తనను అంత గుర్తు పెట్టుకుంటారు? తను ఓ అనామకుడిగా ఓ మామూలు డాక్టర్‌గా చనిపోదల్చుకోలేదు. తనను అందరూ గుర్తించాలి. ఎలా... ఏం చేయాలి? అని ఆలోచించి ఆ మర్నాడు తాను ఏదోఒక మంచిపని నలుగురిలో తాను గుర్తింపు పొందేంత మంచిపని' చేయాలనుకుంటున్నానని మిత్రులతో చెప్పాడు.

వాళ్లు ఆశ్చర్యంగా చూశారు. చేతిలో డబ్బు పడందిరోగి నాడే కాదు, కనీసం ముఖం కూడా చూడని రాజారావు- ఈ లోకంలో డబ్బు తప్ప మరేమీ లేదనుకునే రాజారావు- 'మంచి పని' తనుపోయాక పదిమంది తల్చుకునేట్లు చేయాలనుకోవడం ఏంటా అని ఆశ్చర్యపోయారు. ఎవరి చేతులు వాళ్లే గిచ్చుకున్నారు. ఆ తర్వాత తాము విన్నది నిజమేనని నిర్ధారించుకుని 'కీర్తి ప్రతిష్ఠలు' - పేరు గుర్తింపు ఏ సమయంలో వచ్చేందుకు 'రాజారావు అవార్డ్స్' ప్రవేశపెట్టమన్నారు. ఇది ఆయనకు నచ్చింది. అవార్డ్స్ ఇవ్వడానికి ఎలాంటి క్వాలిఫికేషన్ అక్కరలేదా. అడుక్కు తినేవాడు కూడా ఏదో ఒక అవార్డు ప్రవేశపెట్టవచ్చు. అవి ఎదుటివాళ్ళు తీసుకోకపోవడమూ అనే సమస్యేలే లేదు. ఎందుకంటే అవి అవార్డులు.

ఇది ఆయనకు ఎంత బాగా నచ్చిందంటే ఓ రెండు లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో వేసి ఓ ట్రస్ట్ ఏర్పాటు చేశాడు. ఆ డబ్బు మీద వచ్చే వడ్డీతో ప్రతి ఏటా అవార్డులు బ్రహ్మాండంగా జరిగేలా ఏర్పాటు చేశాడు.

ఆరు నెలల తర్వాత ఆయన పేర ఆ ఏటి ఉత్తమ హీరో, ఉత్తమ హీరోయిన్, రచయిత, కవి, ఇలా అవార్డుల ప్రదానోత్సవాలు బ్రహ్మాండంగా జరిగాయి.

నైతిక విలువలు తగ్గి జీవితాలలో కూడా వ్యాపార విలువలు హెచ్చుతున్న నేటి రోజుల్లో రాజారావు గారు ఈ అవార్డులు ప్రవేశపెట్టడం ఎంతైనా ముదావహం... అభినందనీయం ... హర్షణీయం...! ఇలా అవార్డుల సభకు వచ్చిన వాళ్లంతా పొగిడారు.

"నేను ఎంతో సంపాదించాను. నాకు ఇప్పుడు సంపాదించాల్సిన అవసరం లేదు. ఎంతోకొంత సామాజిక సేవ చేద్దామని ఈ అవార్డులు ప్రవేశపెట్టాను" అంటూ మైకు రిసీవర్ పట్టుకుని ఆవేశపడ్డాడు రాజారావు.

ఆ రాత్రి 'కాక్‌టైల్ పార్టీ'లో స్పృహ తప్పిన విలేఖరుల దయతో పేపర్లన్నీ రాజారావుని ఆకాశానికెత్తాయి.

వరసగా అయిదు సంవత్సరాలు అవార్డులు ఇచ్చినా రాజారావులో అసంతృప్తి, అశాంతి ఏమాత్రం చెక్కు చెదరలేదు. ఇంకా ఏదో సాధించాలి. తను చచ్చిపోతే అన్ని పత్రికలు పతాక శీర్షికల్లో రాసేంతటి గొప్పవాడు కావాలి. ఎలా... ఎలా...?

ఈ అవార్డుల ద్వారా తను పదిమందికి తెలిశాడు.

తను ఇంకా వంతమందికి లక్షమందికి తెలిసే దారేది? ఏది- ఎలా? వాళ్ల మిత్రులని కలిశాడు నలహా ఇమ్మని.

వాళ్లు ఈసారి రాజకీయాల్లో దిగమన్నారు. పేరు ప్రతిష్ఠ రావడానికి అంతకన్నా దగ్గర దారి లేదన్నారు. ఇంకా చాలా... చాలా... చెప్పి హరిశ్చంద్రరావుని కలవమన్నారు.

సెంట్రల్‌లో హరిశ్చంద్రరావు మట్టి వట్టుకుంటే బంగారుమవుతుండగా, పి.ఎమ్.కి అంతరంగికంగా ఏదో నమన్యల మీద నలహాలు ఇవ్వడం, అవి పి.ఎమ్. ఆచరించం- అందువల్ల ప్రైమ్ మినిస్టర్ ఘోరంగా దెబ్బ తినడం జరిగిపోయింది.

ఆయన హరిశ్చంద్రరావు క్యాబినెట్ మిస్త్రీ ఊడబీకినంత వనిచేసి "పో... పోయి నీ జిల్లాలో జరుగుతున్న మధ్యంతర ఎన్నికల్లో అన్నా మన పార్టీ అభ్యర్థి గెలిచేట్లు చూడు. అలా గెలిచే వాడెవణ్ణో చూసి నిలబెట్టు." అని జాతీయ భాషలో అనేటప్పటికి ఆయన వచ్చి ఉన్న జిల్లాలో వడ్డాడు.

ఆ ప్రకారం హరిశ్చంద్రరావు ఊళ్లో దిగగానే హడావుడి ప్రారంభమైంది. కారణం అక్కడ ఓ ఎమ్మెల్యే చనిపోయి ఎన్నికలు ఏర్పడ్డాయి. అభ్యర్థిని ఎన్నటం కూడా హరిశ్చంద్రరావు మీదే వడింది కాబట్టి ఆయనరాగానే జిల్లా కార్యాలయంలో లిస్ట్ ప్రిపేరయింది.

ఆయన ఆ లిస్ట్ వరిశీలిస్తుండగా అందులో ఎవరు తన వాళ్లు - ఎవరు వరాయివాళ్లు అని ఆలోచిస్తుండగా... అప్పుడు నరిగ్గా అప్పుడు ఊడిపడ్డాడు రాజారావు అక్కడ.

రాజారావుకు హరిశ్చంద్రరావుతో కొద్దిగా వరిచయముంది. హరిశ్చంద్రరావు అందుకే వరామర్శ.. టీ.. బిస్కట్ అయ్యాక అడిగాడు "ఏం వని మీద వచ్చారు?

"చాలా పెద్దవని ! అఫ్ కోర్స్ ! అది మీకు చాలా చిన్న వని. దానికి మీ నహాయం కావాలి !

"చెప్పండి ! నా వల్ల అయ్యేదైతే తప్పకుండా చేస్తాను !

రాజారావు చెప్పనా వద్దా అన్నట్లు తటవటాయించాడు. అతడలా నందిగ్ధంగా ఉండడం చూసి హరిశ్చంద్రరావు అన్నాడు "ఫరవాలేదు ! చెప్పండి ! నేనే వీ అనుకోను ! ఎవరితో చెప్పను !

హరిశ్చంద్రరావు మాటలు విన్నాక రాజారావులో కొద్దిగా రిలీఫ్ కనబడింది. "ఏం లేదు. మీముందున్న లిస్ట్‌లో ఆఖరున నా పేరు రాయాలి. రాసినా దాని మీద తమరు ఎర్రసిరాతో టిక్ పెట్టాలి !

ఇప్పుడు అక్కడ ఆ గదిలో ఫాన్ చప్పుడు లేదు. వాళ్లిద్దరి గుండె చప్పుళ్లు లేవు. అనలు ఏ చప్పుడు లేదు. అంతా నిశ్శబ్దం. చీమ కాళ్లు విరిగినా వినవచ్చేంతటి భయంకరమైన నిశ్శబ్దం.

హరిశ్చంద్రరావు కళ్లు మూసుకొని కూర్చున్నచోటనే చేరగిలబడ్డాడు. రాజారావు ఇక ఆలస్యం చేయదలచుకోలేదు. ఆయన 'నో' అన్నాక తను ఏమీ చెయ్యలేడు ! అది అనకముందే తన వని జరిగిపోవాలి !

"మీ రుణం నేనుంచుకోను సార్ ! మీరు నాకు ఈ నహాయం చేయండి ! నేను మీకు ఏది కావల్సివస్తే అది చేస్తాను !



"**హా**ల్లో ఇన్ని ఫోటోలు వేలాడ దీశారు అవి మీ పూర్వీకులవా?" అడిగాడు అప్పారావుని ముకుందం.

"కొన్ని మా నాన్న గారి హయాంలోనివి. కొన్ని నా టైములోవి అయితే వారు బంధువులు కాదు. రుణదాతలు. వారిచ్చిన అప్పు పత్రాలు ఫోటోల వెనుక ఉంచి మరీ ఫ్రేములు కట్టించాను. ఏ వారసుడో తీర్చక పోతాడా అని ఆశ!" అన్నాడు అప్పారావు. ఫోటోల వంక కృతజ్ఞతా భావంతో చూస్తూ.

బి.ఆర్. మూర్తి
చిలకలపూడి

"ఏం చేస్తావు? కళ్లు తెరుస్తూ అన్నాడు హరిశ్చంద్రరావు. ఆయనకి ఎదుటివాళ్లు తమకు తామే బయటికొచ్చేట్లు వాళ్లయివాళ్లే బయటవడేట్లు చేయటం వెన్నతో పెట్టిన విద్య.

రాజారావుకు ఏం చెప్పాలో అర్థం కాలేదు. మతలబుగా మాట్లాడ్డం మెలికలు ఇవేమీ ఆయనకు తెలీదు. ఇంతవరకు ఆయనకోసం అంతా వచ్చేవారు. ఇప్పుడు ఆయనే వెళ్లాడు. అదీ తేడా. మీకు కారు లేదనుకోండి. అది కొని గిఫ్ట్‌గా ఇస్తాను. నరదాగా మీరు వడుకోవటానికి కావాలంటే ఊరి బయట మామిడి తోటలో గెస్ట్ హవుస్ కట్టిస్తా. మీరు ఏదంటే అది చేస్తాను.

"ఇవన్నీ ఏమొద్దు ! ఓ సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టు టూ మిలియన్ టన్స్ వర్ ఏనమ్ !

"సిమెంట్ ఫ్యాక్టరీనా? ఆశ్చర్యవడ్డాడు రాజారావు.

"ఔను. అక్షరాలా సిమెంట్ ఫ్యాక్టరీయే ! మొన్ననే మా చిన్నబ్బాయి యం.బి.ఏ పాసైవచ్చాడు. వాడు ఏదో ఒక కంపెనీకి యం.డి కావాలి. నేనే పెట్టొచ్చు కానీ ప్రతివక్షం వాళ్లు అధికార దుర్వినియోగం చేస్తున్నానంటారు. నువ్వయితే ఇంకా అధికారంలో లేవు కాబట్టి నిన్నెవరూ వట్టించుకోరు. లెటర్ ఆఫ్ ఇంటెంట్ - ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ విషయం నేను చూసుకుంటాను పెట్టుబడి అంతా నీది. ఏమంటావు" హరిశ్చంద్రరావు రాజారావుని ఏకంగా నువ్వు అనే ఏకవచనంలోకి దిగిపోయాడు.

ఏం దెబ్బకొట్టావురా ! అనుకున్నాడు రాజారావు మనసులో. పెట్టుబడి అంతా నాది. సిమెంట్ ఫ్యాక్టరీకి యం.డి నీ కొడుకు. ఆ తర్వాత సిమెంట్ ఫ్యాక్టరీ మెషినరీ ఆర్డరిచ్చేటప్పుడు యాభై లక్షలు ఉత్పత్తి ప్రారంభం అయ్యాక ఓ యాభై లక్షలు నంపాదించి దాన్నెలాగూ దివాళా తీయిస్తాడు. నాకు సీటు ఇవ్వటం ద్వారా నీకు లాభం కోటి రూపాయలు !

"నీ ఇష్టం. ఆలోచించుకొని చెప్పు ! అని లేవబోయాడు హరిశ్చంద్రరావు.

"ఇక ఆలోచించటానికేముందండీ ! నేను అంగీకరిస్తున్నాను" అన్నాడు రాజారావు లేచి నిలబడుతూ.

నెల రోజుల్లో ఓ కొత్త సిమెంట్ ఫ్యాక్టరీకి కంపెనీ రిజిష్టర్ అయిపోవటం లైసెన్స్ రావటం జరిగిపోయింది. ఆ తర్వాత ప్రభుత్వం ఆ కంపెనీకి గవర్నమెంటు పోరంబోకు ఎకరం అయిదు వందల రూపాయల చొప్పున ఓ యాభై ఎకరాలు కేటాయించింది. ఫైనాన్షియల్ క్లియరెన్స్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇచ్చాయి. హరిశ్చంద్రరావు కొడుకు యం.డి. అయ్యాడు. రాజారావుకు ఎన్నికల్లో పాల్గొనటానికి సీటొచ్చింది.

ఎన్నికలు దగ్గిరవడ్డాయి.

ఇప్పుడు రాజారావు ఆ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ తెలును. ప్రతి గోడ మీద ఆయనే పేరుంది. ఇప్పుడు ఆయన పేరు ఆ జిల్లాకే కాదు. రాష్ట్రానికి కూడా తెలును.

ఇప్పుడు అతను అనామకుడు కాదు. మామూలు మనిషి కాదు. ఉత్త మనిషి కాదు. తనకు గుర్తింపు వచ్చింది. తను చస్తే ఇప్పుడు వదిమందీ చెప్పుకుంటారు. అదే తనకు కావల్సింది గుర్తింపు అనుకున్నాడు రాజారావు.

ఎనికల వలితాల రోజు.

ఒక్కొక్క బాలెట్ బాక్స్ విప్పుతుంటే రాజారావు ముఖాన కత్తిగాటేసినా నెత్తుటి చుక్క లేనంతగా పాలిపోసాగింది.

ఆ మధ్యాహ్నానికి రాజారావుకు ఏడు వేల వోట్లు రాగా అతని ప్రత్యర్థికి ఇరవై రెండు వేల వోట్లు వచ్చాయని రేడియో ప్రకటించింది. ఇంక నగం బాలెట్ పెట్టెలు మాత్రమే ఉన్నాయి లెక్కబెట్టటానికి.

రాజారావు ఎగస్పార్టీ వాళ్లు లారీలు తీసుకొని బుక్క చల్లుకొని గెలుపు మాదే అని ఊరేగింపుకు సిద్ధమౌతున్నారు.

రాజారావుకు మధ్యాహ్నం ఫలితాలువినగానే హార్ట్ ఎటాక్ వచ్చిహాస్పిటల్‌లో జాయిన్ అయ్యాడు. అది మాసివ్ ఎటాక్ అవటంతో ఆయన హాస్పిటల్‌లో కన్ను మూశాడు. ఆ రోజు మధ్యాహ్నం తర్వాత విప్పిన బ్యాలెట్ పెట్టెలలో రాజారావు ప్రత్యర్థికి ఒక్క ఓటు కూడా రాలేదు. ముప్పై ఏడువేల మెజారిటీతో కీర్తిశేషులైన రాజారావుగారు ఎన్నికలలో గెలిచారు అని ఆరోజు రాత్రి ఓట్ల లెక్కింపు ముగిశాక రేడియో ప్రకటించింది.

ఆ మర్నాడు

వత్రికలలో వతాక శీర్షికలన్నీ రాజారావు గురించే. రాజారావు ప్రజలకు చేసిన సేవల గురించి - రాజారావు గెలిచి ఓడాడు అని ఒక్క మాటలో విషాదాన్ని చెప్పాడు హరిశ్చంద్రరావు.

ఆవిధంగా రాజారావుకు అయ్యోపావం అని అందరిలో గుర్తింపు వచ్చింది. మళ్లీ ఆయనలాగే ఒకరు విజయం వార్త వినకుండా చనిపోయేవరకు ఆయన పేరు చిరస్థాయిగా ఉండిపోతుంది. ఆయన చావు అనామకుడి చావు కాదు. ఆయనకే కాదు ఇప్పుడు ఆయన చావుకి కూడా గుర్తింపు వచ్చింది.